# GAMYAM ACTIVITIES

## Computer Workshop





# సామాజిక సేవే వారి 'గమ్యం'!

**ఇంజినీరింగ్ విద్యార్థుల స్నేహ బృందం స్ఫూర్తి**

న్యూస్‌టుడే- రాజాం



పేదలకు దుస్తుల పంపిణీ దృశ్యం (దాచిన చిత్రం)

సామాజిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూనే.. తమ ఉజ్వల భవితకు బంగారు బాట వేసుకుంటున్నారు జీఎమ్మార్ ఇంజినీరింగ్ కళాశాల స్నేహబృందం విద్యార్థులు. విద్యార్థుల బృందం 'గమ్యం' పేరుతో ఒక సామాజిక వేదిక ఏర్పాటు చేశారు. 2013 ఫిబ్రవరి నెలలో ఆరుగురు స్నేహితులతో 'గమ్యం' ఏర్పాటైంది. ఇప్పుడు వందల మంది స్నేహితులు ఇందులో సభ్యులు.

**సామాజిక సేవ ఇలా:** లక్ష్యం, వికాస, సూచన, అవగాహన, శిక్షణ, వితరణ 'గమ్యం'లో ప్రధానం. 'లక్ష్యం'లో భాగంగా విద్యార్థులకు కెరియర్ గైడెన్స్‌పై శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటి వరకు 13 వేల మందికి పైగా శిక్షణ ఇచ్చారు. 'వికాస'లో భాగంగా ప్రేరణ (మోటివేషన్ తరగతులు) నిర్వహిస్తున్నారు. వ్యవస్థాపకత నైపుణ్యాలు, సున్నిత నైపుణ్యాలపై శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థుల్లో వ్యాపార విలువలు పెంపొందిస్తున్నారు. 16వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. 'సూచన'లో భాగంగా సమాజంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. 'అవగాహన' పేరుతో పల్లెల్లో సామాజిక అంశాలపై చైతన్యం తీసుకొస్తున్నారు. 'శిక్షణ'లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ట్యూషన్లు చెప్పడం, ఆయా సబ్జెక్టుల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దడం చేస్తున్నారు. 'వితరణ'లో భాగంగా పాత దుస్తులు సేకరించడం, వీటిని పేదలకు పంపిణీ చేయడం చేస్తున్నారు. మొక్కలు నాటడం, శ్రమదానం, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు.



గమ్యం స్నేహ బృందం



కంప్యూటర్ తరగతుల్లో పాల్గొన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

# 'గమ్యం' విద్యార్థుల పాఠాలు

రాజాం, న్యూస్‌టుడే: పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జీఎమ్మార్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన 'గమ్యం' విద్యార్థి విభాగం ప్రతినిధులు పాఠాలు బోధించారు. ఇంజినీరింగ్ విద్యార్థులు గమ్యం పేరుతో ఒక సంస్థ ఏర్పాటు చేసి సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా విద్యాబోధన ఒక అంశంగా తీసుకున్నారు. కంప్యూటర్ కోర్సు, ఆంగ్లం, కమ్యూనికేషన్ స్కిల్స్‌కు సంబంధించి విద్యార్థులకు బోధించారు. వారి అనుమానాలను నివృత్తి చేశారు. జీఎమ్మార్ ఇంజినీరింగ్ కళాశాలలోని ఈసీఈ బ్లాక్, జీఎమ్మార్ వరలక్ష్మి సీఎస్‌డ బ్ల్యూ భవనాల్లోని కంప్యూటర్ ప్రయోగశాలల్లో ఈబోధన నిర్వహించారు. ఇందులో 149 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. 25 మంది గమ్యం సభ్యులు వీరికి పాఠాలు బోధించారు.